# విజయ వేడుకే.. విజయదశమి

- నేడు దసరా పండుగ
- పాలపిట్ట దర్శనం...శుభాలకు చిహ్నం

చేర్యాల, అక్టోబర్ 22 : చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకొంటారు. మనిషి తనలోని కామ, క్రోద, మధ, మత్సర, మొహ, లోభ, స్వార్థ, అన్యాయ, అమానవత, అహంకారం అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రుల్లో అమ్మవారిని పూజిస్తే దూరమవుతాయనేది నమ్మకం. విజయదశమి రోజున రాముడు రావణుడిపై గెలిచిన సందర్భమే కాకుండా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను పెట్టిన రోజు. రావణవధ, జమ్మి చెట్టుకు పూజ చేయడం ఆచారం, జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురడనే రాక్షసుడితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతడిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకొన్నారు.

### మహిషాసురిడిని వధించిన అమ్మవారు

బ్రహ్మదేవుడి వరాలతో గర్వితుడైన మహిషాసురుడు దేవతలతో భీకరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్ర పదవిని చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొరపెట్టుకోగా, మహిషుడిపై వారిలో రగిలిన క్రోదాగ్ని ప్రకాశవంతమైన తేజంగా మారింది. త్రిమూర్తుల తేజం ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజం ముఖంగా, విష్ణు తేజం బహువులుగా, బ్రహ్మతేజం పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె పదునేనమిది చేతులను కలిగి ఉంది. దుర్గాదేవికి శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశం, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలం, హిమవంతుడు సింహమును వాహనంగా ఇచ్చా రు. ఇలా సర్వదేవత ఆయుధాలు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలబడి భీకరమైన యుద్ధాన్ని చేసిం ది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బి డాలుడు మొదలైన వారిని సంహరించిన తర్వాత మహిషాసురినితో తలపడి అమ్మవారు విజయం సాధించింది.

### ఆయుధ పూజ

దసరా ఉత్సవాల్లో అతి ముఖ్యమైనది ఆయుధపూజ, విజయదశమికి ముందురోజు వచ్చే మహార్నవమి రోజు, కొందరు అదే రోజున ఈ పూజలు చేస్తారు. ఆయుధ పూజ అనేది చెడుపై మంచి సాధించిన విజయాన్ని దుర్గాదేవి మహిషాసురడనే రాక్షసుడిని సంహరించిన వేడుకగా జరుపుకొంటారు. ఆయుధపూజను అస్త్రపూజ అంటారు. ప్రజలు వారు ఉపయోగించే ఉపకరణాలు, ఆయుధాలు, యంత్రాలు మొదలైన వాటికి సైతం పూజలు చేస్తారు.

## శుభాలనిచ్చే పాలపిట్ట



దసరా పండుగలో పాలపిట్టకు ఉన్న ప్రాధాన్యం ఎనలేనిది, విజయదశమి రోజు పాలపిట్టను చూస్తే శుభాలు కలుగుతాయని, పాపాలు నాశనం అవుతాయంటారు. సర్వత్రా విజయాలు సైతం లభిస్తాయని, విశ్వాసం, పాండవులు, అజ్ఞాతవాసం పూర్తి చేసి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనిపించింది. ఆ రోజు నుంచి వారు ఏది చేసినా విజయం సిద్ధించిందని పెద్దలు చెబుతుంటారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో పాలపిట్టను శుభసూచకమైన పక్షిగా పరిగణిస్తారు. ప్రత్యేకించి తెలంగాణలో భక్తిప్రవత్తులతో చూస్తారు. తెలంగాణ పాటు కర్ణాటక, బీహార్, ఒడిశా రాష్ట్ర పక్షి పాలపిట్టే అంటే ఈ పక్షికి ఉన్న ప్రాధాన్యం ఎంత గొప్పదో తెలుసుకోవచ్చు.

## జమ్మి చెట్టు

జమ్మిచెట్టుకు ఎంతో ప్రాధాన్యం ఉంది. పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లడానికి ముందు తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై దాచారని తమకు విజయం కలుగాలని ఆ చెట్టును పూజించినట్లు తెలిసిందే. జమ్మి చెట్టుకు పూజలు చేసే సంప్రదాయం దేశమంతటా ఉంది. ఈ చెట్టును అగ్ని స్వరూపంగా భావిస్తారు. యజ్ఞాలు కోసం నిప్పు రాజేసేందుకు శమీ దారువునే ఉపయోగించేవారు. అందుకే దీన్ని అగ్నిగర్భ అంటారు. ఔషధ లక్షణాలు సమృద్ధిగా ఉన్న ఈ చెట్టు తెలంగాణ వృక్షం. సకల కార్యసిద్ధి కోసం, సర్వత్రా విజయ, క్షేమాల కోసం జమ్మి చెట్టును పూజించాలని పెద్దలు చెబుతారు.



# ప్రగతికే పట్టం కట్టాలి

- అభివృద్ధి చేశాం..ఆశీర్వదించండి
- ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది
- రాష్ట్రంలో ప్రతి పక్షాలకు ప్రజల మద్దతు లేదు
- బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన ముంగిస్‌పల్లి గ్రామానికి చెందిన 30మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

రాయపోల్, అక్టోబర్ 22 : దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం ముంగిస్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 30మంది కార్యకర్తలు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. పలు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు ప్రశంసించారన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని, దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలను అమలు చేయడానికే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ స్థాపించినట్లు తెలిపారు. బీజేపీ పాలనలో పేదలకు ఒరిగిందేమీలేదన్నారు. గత ఉపఎన్నికల్లో ఆచరణకు మించి వాగ్దానాలు చేసిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలను మోసం చేసినట్లు ఆరోపించారు. రఘునందన్‌రావు మాయమాటలకు ప్రజలు, యువకులు మోసపోయి గోసడుతున్నట్లు ఆయన గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దుబ్బాకలో గులాబీ జెండాఎగరవేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సంక్షేమ ఫలాలు గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, ముంగిస్‌పల్లి సర్పంచ్ రామోల స్వామి, బీఆర్ఎస్ రాష్ట్ర యువన నాయకులు రాజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్‌లో 150 మందితో బీఆర్ఎస్ కమిటీ

## దుబ్బాకలో ప్రభాకర్‌రెడ్డి
# గెలుపు ఖాయం

దుబ్బాక, అక్టోబర్ 22 : దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని అక్బర్‌పేట–భూంపల్లి మం డలం చిట్టాపూర్ సర్పంచ్ పోతనక రాజయ్య అన్నారు. ఆదివారం చిట్టాపూర్‌లో ఎంపీ ఆదేశాల మేరకు 150 మందితో బీఆర్ఎస్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 100 మంది ఓటర్లకు ఒక ఏజెంట్‌ను నియామకం చేసి, ఓటర్లకు సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమమ పథకాలను వివరించి చైతన్యపరుస్తారని తెలిపారు.

## పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 22 : కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో ఆదివారం పంచాయతీ కార్మికులకు ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్యతో కలిసి నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మంకని రమేశ్, రచకొండ కనకయ్య, చిరబోయిన మహేశ్, దేవి సుగుణ, భూపాల్, దేవి కల్యాణీనర్సింహులు, మెరుగోజు కరుణాకర్, చిరాబోయిన సాయిలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న దేవీరవీందర్





పూర్ణాహుతి పూజల్లో పాల్గొన్న ఆలయ ఈవో, ఏఈవో, అర్చకులు

## 'మల్లన్న' ఆలయంలో
# త్రీ రాత్రోత్సవాలు

చేర్యాల, అక్టోబర్ 22 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో దేవీ త్రీ రాత్రోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయ ఈవో అలూరి బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ పూర్వపు సంప్రదాయం మేరకు ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహిస్తున్న దేవీ త్రీ రాత్రోత్సవాల్లో మూడో రోజు సందర్భంగా అలయ అర్చకుడు రవి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి మండపం వద్ద గణపతి పూజ, పంచచార్య, నవగ్రహ పూజ, ప్రధాన కళశ ఆరాధన, మంటప ఆరాధన, చతుష్షష్టి ఉపచార పూజ, సుహాసిని పూజ, రాజోపచార పూజ, గణపతి హోమం, నవగ్రహ హోమం, మూలమంత్ర యుక్తంగా మహాలక్ష్మి హోమం, మంటపస్థిత దేవతా హోమం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏఈవో వైరాగ్యం అంజయ్య, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ స్థానాచార్యులు పడిగన్నగారి మల్లేశం, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకుడు పడిగన్నగారి ఆంజనేయులు, ఆకుల విజయ్‌కుమార్, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఎన్‌సీసీ క్యాంపు
# ఏర్పాట్లు బాగున్నాయి

- ఎన్‌సీసీ క్యాంపుతో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి
- ఎన్‌సీసీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ వీఎం రెడ్డి



మాట్లాడుతున్న వీఎం రెడ్డి

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 22 : ఎన్‌సీసీ క్యాంపులు యువతలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతాయని ఎన్‌సీసీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ వీఎంరెడ్డి అన్నారు. కొద్దిరోజులుగా గజ్వేల్ బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో జరుగుతున్న జాతీయస్థాయి ఎన్‌సీసీ క్యాంపు ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ హబ్‌ను పూర్తిగా పరిశీలించి ఏర్పాట్ల విషయంలో అధికారులను అభినందించారు. సమావేశంలో కెడెట్లనుద్దేశించి వీఎంరెడ్డి మాట్లాడారు. జాతీయ స్థాయి ఎన్‌సీసీ క్యాంపు గజ్వేల్‌లో నిర్వహించడం, అందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసి క్యాంపు విజయవంతానికి కృషి చేసి రాష్ట్ర ఎన్‌సీసీకి మంచి పేరు తెచ్చారన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి ఎన్‌సీసీ క్యాంపులో పాల్గొనడంతో కెడెట్లకు వివిధ రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలు తెలుస్తాయన్నారు. క్యాంపులతో కెడెట్లలో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం అలవడుతాయన్నారు. ఈ ప్రత్యేక జాతీయ స్థాయి క్యాంపులో కెడెట్లు సందర్శించిన ప్రదేశాలు, పరిశ్రమల ప్రత్యేకత గురించి మరోసారి వీఎం రెడ్డి కెడెట్లకు వివరించారు. అనంతరం క్యాంపునకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు నిర్వహణకు సహకరించినందుకు వారికి వీఎం రెడ్డి జ్ఞాపికలు అందజేశారు. క్యాంపులో 24గంటలపాటు సేవలందించిన గజ్వేల్ దవాఖాన డాక్టర్ విజయేందర్‌రెడ్డి, సిబ్బంది వాసుదేవ్, ఐశ్వర్య, గౌతమి సేవలను కొనియాడారు. క్యాంపులో సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్యాంపు కమాండెంట్ కల్నల్ సునీల్ అబ్రహం జాతీయ శిబిరం నిర్వహణకు సహకరించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్‌పాటిల్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీపీ శ్వేత పాల్గొన్నారు.



ఎన్‌సీసీ కెడెట్లతో వీఎం రెడ్డి, ఇతర అధికారులు